# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18

స్థాపితం: 1930

సంపుటి: 57 సంచిక: 47

21-11-1986

శుక్రవారం

12 పేజీలు రూపాయి


# కాంగ్రెస్‌లో చెన్నారెడ్డి చేరిక ఖాయం!

(మా హైదరాబాదు ప్రతినిధి)

ఎన్. జి. ఓ. ల సమ్మె సమస్య తప్ప రాజధానిలో మరో రాజకీయ కార్య కలాపంగానంతరందిలేదు 5 వ తేది ప్రారంభ

## రామకృష్ణ హెగ్డేకూడా చేరుతాడా?

మైన సమ్మె ఇంకా కొనసాగుతూనే వుంది. ఇది రోజురోజుకు తీవ్రతరం కావడంతప్ప తగ్గుముఖంపట్టే సూచనలు కానరావడం లేదు. అటు ప్రభుత్వము, ఇటు ఎన్. జి. ఓ. లు పోరాటపు పూపులోనే వున్నారు తప్ప పరిష్కార మార్గానికి రావడంలేదు ప్రభుత్వం వుద్యోగులమీద ప్రతీకార చర్యలకు దిగింది: ఉద్యోగులు పికెటింగులు, అరెస్టుల దశకు చేరుకున్నారు. ఇరువురిమధ్య ప్రతిష్ఠగా పరిణమించిన ఈ సమస్య చివరకు ఏమవుతుందోననే వుత్కంఠ ప్రతిఒక్కరిని వేధిస్తున్నది.

పార్టీల విజయానికి, ప్రభుత్వాల పతనానికి ప్రభుత్వోద్యోగుల సహాయ సానుభూతులు, ప్రతికూలవిద్రోహాలు గతంలో దోహదమిచ్చాయనేది రాజకీయవాదులందరికీ తెలిసిన సత్యం. 1983 లో తెలుగుదేశం విజయానికి రామారావు సినిమా మోజుతోడు, ప్రభుత్వోద్యోగుల సంపూర్ణ సహకారం లభించడంకూడా ఒక ప్రధాన కారణమనేది అందరూ ఎరిగినదే ప్రభుత్వాల విజయానికి, పతనానికి అత్యంత కీలకపాత్ర వహించే వుద్యోగులను ముఖ్యమంత్రి రామారావు వ్యతిరేకం చేసుకుంటున్నారంటే ఆయన రాజకీయ ప్రత్యర్థులకు సంతోషంగానే వుంది.

• • •

ఇక రాజకీయాలకువస్తే గతకార్యాయం అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి మూపనార్ హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కలుసుకొని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన విషయం పాఠకులకు విదితమే ఒక్క చెన్నారెడ్డిగారికే కాదు, దేశంలోని మాజీకాంగ్రెస్ నాయకులందరికీకూడా మూపనార్ మాతృసంస్థలోకి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తి



చేసింది మూపనారే అయినా, ఆ ఆహ్వానం ప్రధాని రాజీవ్‌గాంధీదేనని అందరి భావం, మూపనార్ చెన్నారెడ్డిని కలుసుకున్నపుడు ఆ పిలుపు ప్రధాని నుండి వస్తే బాగుంటుందని చెన్నారెడ్డి వెలిబుచ్చారని తెలిసింది. లోగడ వెంగళరావుగారుకూడా ఈమాటే అన్నారు; ఢిల్లీనుండే పిలుపు వచ్చిందో, లేక తనంతటతానే ఏదో హామీనిపొందారో ఏమోగాని వెంగళరావుగారు కాంగ్రెస్‌లో చేరారు; ఎం. పి. మొదలుకొని కేంద్ర పరిశ్రమల మంత్రిత్వం వరకు చకచక పైకి ఎక్కిపోయారు.

ప్రస్తుతం చెన్నారెడ్డిగారుకూడా కాంగ్రెస్ పునఃప్రవేశ మార్గంలోనే వున్నట్లు పరిశీలకులు వూహిస్తున్నారు. రేపు 27 తేదీ తన జాతీయ ప్రజాస్వామ్యపార్టీ సమావేశాన్ని చెన్నారెడ్డిగారు హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నారు. ఆసమావేశంలో కాంగ్రెస్ పునఃప్రవేశంవిషయం చర్చించి ఒక నిర్ణయం తీసుకొని, ఆ పార్టీని రద్దుచేస్తారని అనుకొంటున్నారు. తర్వాత ఇందిరా కాంగ్రెస్‌లో చేరడానికి ముందు తన పరిస్థితి, భవిష్యత్తును గూర్చి చర్చించి ప్రధానినుండి మాట తీసుకొని చేరవచ్చుననుకుంటున్నారు. ఏమైతేనేమి చెన్నారెడ్డిగారు కాంగ్రెస్

## రత్న సభాపతి మంత్రిత్వ రహస్యం?

(ఐ)లో చేరడం ఖాయమనే రాజకీయ జ్ఞులు విశ్వసిస్తున్నారు.

• • •

—రెండవ 8 వ పేజీలో


చల్లని తెల్లని వెన్నెల
చందమామ కురిపిస్తే
పరిమళాలతో పూలు
పలు రంగుల వికసిస్తే ...
జగమే ఊయల
ఊగును జంపాల!

అందమైన దుస్తుల్లో
యువతరం అవుపిస్తే
చిరుమీసం దరహాసం
వదనంలో మెరిపిస్తే ...
అందరూ హీరోలే
కన్నవారి వరాలే!

వస్త్ర విపణివీధి
విరిసిన హరివిల్లు
"హీరో షో రూము"
ఫ్యాషనకు పూలజల్లు
లేటెస్ట్ సూటింగ్స్
ది బెస్ట్ షర్టింగ్స్!

విమల్, రేమాండ్స్, డిగ్‌జామ్, ఒసియం, గ్వాలియర్, దినేష్, గిని, రాధిక, సియారామ్స్
సూటింగ్స్ మరియు షర్టింగ్స్ లభించును.

ఆల్ వెరైటీ ప్యాంట్ బిట్స్ మిల్లు రేటుకే దొరకును.

26-11-86 బుధవారం ఉదయం 9-10 - 10-00 గంటల మధ్య నెల్లూరు, కాపువీధిలో

**HERO SHOW ROOM**

SUITINGS & SHIRTINGS

శుభ ప్రారంభ సంరంభం - అందరూ ఆహ్వానితులే!

ఫోన్: 6874

పార్ట్‌నర్స్: కె. శ్రీధర్ రెడ్డి - సయ్యద్ అక్రమ్



ఇటీవల విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్శిటీ అసెంబ్లీహాలులో జరిగిన ఆచార్య రంగా 87వ జన్మదినోత్సవవేడుకల సందర్భంగా ఆయనకు సన్మానపత్రం అందజేస్తున్న ద్రోణంరాజు సత్యనారాయణ, ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు, టి. సుబ్బరామరెడ్డి, ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర్లు, మంకలి వెంకటకృష్ణారావులను ఈచిత్రంలో చూడవచ్చు.

# ఈ మురికి కూపంనుండి మమ్మల్ను కాపాడండి!

**సింహపురీయుల గోడులు-ఘోషలు**

"ఈ మురికికూపం నుండి మమ్మల్ని కాపాడండి!" అని బాలాజీనగర్ ప్రాంత పౌరులొకరు ఘోషపెడుతున్నారు. ఆతని విలాపం కాస్త ఆలకించండి.

"ఎ. సి. నగర్ మునిసిపల్ క్వార్టర్సుకు, పోస్టాఫీసుకు ముందుభాగంలో అరఎకరా విస్తీర్ణం కల్గిన గుంట ఒకటుంది. వానాకాలంలో ఈగుంట నీళ్లతో నిండివుంటుంది; తక్కినప్పుడు అప్రాంతీయులకు బహిర్భూమిగా వుపయోగపడుతున్నది. పందులకు అది నెలవు; పందిపెంటకు అది నిలయం. అంతేకాదు, మునిసిపాలిటీవారు చెత్తాచెదారం తీసుకవచ్చి ఇక్కడతోస్తారు. దుర్గంధం, దోమల బాధ.... రెండేళ్ళుగా దురవస్థల పాలవుతున్నాము. మునిసిపాలిటీకి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నాము; కాని వారిలో చల

-కొరవ 11వ పేజీలో


## శ్రీ వెంకటరమణా రియల్ ఎస్టేట్స్

పొగతోట :: నెల్లూరు-524 001

ఫోన్ : 4960

మేము ట్రంక్ రోడ్ మెయిన్‌రోడ్‌లో కాకుటూరువద్ద F.C.I. గోడౌన్లకు దక్షిణవైపున G.N.T. రోడ్డుకు పడమర భాగంలో 483 ప్లాట్లువేసి లేఔట్‌చేసి స్కీము జరుపుచున్నాము. ప్రారంభించి 4 మాసములు జరిగినది, మేము ఈ ఎస్టేటులో రోడ్లకు ఇరుప్రక్కల 10 అడుగులకు ఒకచెట్టు లెక్కన చెట్లునాటుటకు నిర్ణయించుకొని ఫారెస్టు డిపార్ట్‌మెంటువారిని సప్లయిచేయమని కోరినమీదట, వారు మాకు సప్లయి చేయుటకు యేర్పాటుచేయుచున్నారు. పై స్కీము 483 ప్లాట్లలో రోడ్లకిరుప్రక్కలా ఫల, పుష్ప వృక్షములు వేయనున్నాము. చెట్లునాటి బాగా అభివృద్ధిపరచి మా రియల్‌ఎస్టేటులో చేరిన 483 మంది మెంబర్లకు 483 ప్లాట్లలో చెట్లునాటే పథకము ఈ క్రిందివిధముగా-

| | |
|---|---|
| కానుగ - 500 | వేప - 500 |
| తురాయి - 500 | ఊసిరిగ - 500 |
| జామ - 500 | సపోట - 500 |
| దాసవేప - 300 | నేరేడు - 300 |
| గంగిరేగు - 300 | |

చెట్లు నాటుటకు మాకు సరియైన అవగాహన, అనుభవము లేనందున, అనుభవముగల వారెవరైనా మాతో సంప్రదించి నాలుగురోజులపాటు ఇక్కడేవుండి చెట్లు నాటించి కావలసిన ఎరువులు మున్నగు లిస్టు తయారుచేసియిచ్చి అందుకు సరియగు పారితోషికము పుచ్చుకొని పోవలసిందిగాకోరుతున్నాము.

-బి. గంగాధరరెడ్డి
మేనేజింగ్ పార్టనర్


# ★ కవితలు ★

## వెనుకబడినవాడు

తాను రాజైపుండి ఒక మాలదాస కథను
తన్మయత్వంతో మనమోహరంగా
చెప్పినవాడు కవి!

తాను విప్రుడైవుండి ఒకవిప్రుని
భంజాలత్వాన్ని కావ్యబద్ధం
చేసినవాడు కవి!

"మనుజాలందున ఎంచిచూడగ
మంచిచెడ్డలు రెండె కులములు
మంచియన్నది మాలయితే
మాలనేనగుదు"
అన్న మంచి మాలవాడుకవి!

"పదండి ముందుకు
పదండి త్రోసుకు" అంటూ
ప్రజలు యావన్మందినీ
వెన్నుదరిచి, వెనుకనిలిచి;
చురుకుదలకు, గమనశీఘ్రతకు
ప్రతాపానికి ప్రతీకలుగా
"లేచులవలెను, లేడులవలెను
ధనంజయునిలా సాగండి" అంటూ
జనంవెనుక నిలిచి
ముందుకు పంపినవాడు కవి!
ఆసాగిన జనం కవితల్ని
అపార్థంజేసుకొందో ఏమో
"ధనం"జయత్వానికి నిర్వచనమెట్లుగా
నవనాగరికతలో చలామణి అవుతున్న
కళాకాలల సీట్లకోసం
కార్యాలయాల్లో పదవులకోసం
ప్రాము, రేచు వర్గాలుగా విడిపోయి
తమలోతాము కలహించుకుంటుంటే
నివ్వెరపోయి వెనకుండిపోయాడు కవి!
కులమత భేదాలు మన్నించనివాడు కవి!
అందరూ బాగుపడుతుంటే
కనులపండువుగా చూడాలనుకునేవాడు
కవి!
లోకంలోని కలిమిలేములను చూస్తూ
లోలోపల కుమిలిపోయేవాడు కవి!
లేమిని కలిమి పట్టించుకోవాలని
లేవదీయాలని, ఉద్ధరించాలని
కలకు లేమికి లేమి రావాలని
కలలు కనేవాడు కవి!
ఇంతకూ
అగ్రభాగాన ఉన్నవారు రాజకీయవేత్తలు
వారివెనుక
పరస్పరం కీచులాడుతుంటూ ప్రజ
వారివెనుక
"నిజంగానే నిఖిల లోకం
నిండు హర్షం వహిస్తుందా"
అని గొణుక్కుంటున్న కవి
ఆవెనుక
అసలు పీనలు వెనుకబడివున్నవాడు
బోధ్యంజూస్తూ నుంచున్న భగవంతుడు.

—'రసిక్',

★

## ఎరుపెక్కిన జాతిగులాబి

పార్లమెంటు భవనంలో
పచ్చని లాన్‌లో
తెల్లని కోటుపై వెలిగిన
జాతిగులాబీ!
ఎందుకలావున్నావు?
నేనాశించిన దేశం
నేనూహించిన ప్రజ
ఇదేనా? ఇదేనా??
ఈ నేలపై దాపు
త్రిశిగాంధీకి
తుపాకి తూటాలేనా??
మన స్వాతంత్ర్యానికి
మన సంస్కారానికి
అర్థం, అర్థం
ఇదేనా? ఇదేనా??
అందుకే ఎరుపెక్కాను
ఏడుస్తూ వున్నాను

--జయంపు కృష్ణ

★

## గుండె

గుండెను రెండుగా చీలిస్తే
కుడిపక్క-
నీతి
నిజాయితీ
నిస్వార్థం,
ఎడంపక్క-
అన్యాయం
అక్రమం
అధర్మం
నిండున్నాయి
కాని
గుండె పూర్తిగా
ఎడంపక్కే వుండిపోయింది.

--మాడభూషి సంపత్‌కుమార్

★

## వైరాగ్యం

పొద్దు పొడిచింది
ఒక పువ్వు పూచింది
పొద్దు కుంకింది
ఒక పువ్వు వాడింది
మెడలోనైనా
గుడిలోనైనా
పువ్వులు
పూస్తుంటాయి
వాడిపోతుంటాయి
ఈ—
కాలచక్రం
సిద్ధార్థుని
సన్యాసిని చేసింది.

--అకెళ్ల రాజ్యలక్ష్మి

★

## టౌన్ బస్సులో నే చూసిన శివారెడ్డి!

క్రాపులేదు
షేవింగు అసలేలేదు
చొక్కాజూస్తే ముతకఖద్దరు
ఏనాడూ ఇస్త్రీపెట్టి మొఖమెరుగనిది
ఒకచేతిలో పాత హేండ్ బ్యాగు
మరొకచేతిలో స్టీలుక్యారియరు
అంత లగేజీతో
బస్సుదిగడానికి త్రిప్పలుపడుతున్న
ఆ ఒక్తమాన్ని చూసి
తొందరగా దిగవయ్యా అని
దబాయిస్తున్నారో సంస్కారహీనుడు!
ఎవరనుకున్నావురా ఆయన్ని?
నిరంతరం కవితకోసం
ఆలోచనల తరంతరను
కాగితంమీదకెక్కిస్తున్న
అకవాక ఐడియాలజిస్టు!
గంగలాపారే సెలయేరులా
కవితలల్లగల కవిబ్రహ్మరా ఆయన!
పైపైమెరుగులకు మర్యాదలిచ్చే
ఓ సంస్కారహీనులారా!
అయనేమీ ప్రాకుమనిషికాదు
మెంటలు అసలేదు
ప్రమన్న దర్జాగావుండొచ్చు
చూసేదానికి నాటుగాడుకావచ్చు
ప్రాసేదానికి వవయవ్వనుతోడు ఆయన!
ఎవరనుకున్నారు ఆయన్ని?
సరస్వతీదేవి ముద్దులవనోన్మాయ ఆయన!
(శివారెడ్డికి క్షమాపణలతో)

-నిరంజన

# (పేలుడు కారణమని సృష్టించబోతున్నారా?

రాపూరువద్ద నిర్మింపబడిన తెలుగుగంగ క్వార్టర్సులో ఒకటి 9 తేది రాత్రి కూలిపోయింది. కూలిపోయిన క్వార్టర్సు నిర్మాణం పూర్తి అయి, తెలుగుగంగ సింగరాయకొండ పనికి వచ్చిన దశలో వుండినదట. దీని ఎస్టిమేటు మొత్తం ఆరు లక్షలని తెలుస్తున్నది.

ఈ భవనం కాంట్రాక్టరు తెగదర్గామానికి చెందిన శ్రీ బొద్దు కృష్ణారెడ్డి. ఈయన పెంచలకోన ఆలయం మేనేజింగ్ ట్రస్టీ అట. అంతేకాదు తెలుగుదేశం కార్యకర్త కూడానట. ఈ భవనం పని

## రాపూరులో కూలిపోయిన తెలుగుగంగ భవనం

మొదట రాపూరు సర్పంచ్ శ్రీ ఇత్తెన పట్టాభిరామరెడ్డి తీసికొని కొంతవరకు చేసి వదలుకోగా, కృష్ణారెడ్డి తీసికొని దాన్ని పూర్తి చేశారు.

భవనంలో ఎవ్వరూ లేకపోవటాన సరిపోయింది; లేకుంటే ఆహుతి అయివుండేవారేనట. కొత్త భవనం ఎందుకు కూలింది? అక్కడివారు చెప్పేదేంటంటే, భవనానికి వాడిన ఇటుక రాయి నాణ్యమైనదట; కట్టుబడిలో సిమెంటుకంటే ఇసుకపాలు ఎక్కువట; కమ్మి వాడవలసిన గేజికంటే సన్నమట; కంకర ఎటువంటిదో తెలియదు. భవనం కూలడానికి ఇవన్నీ కారణమంటారు.

—కొరవ 8వ పేజీలో

# తూములకు చెక్కలు లేవు- దోనెలగుండా నీళ్లు పారవు!

తూముల షట్టర్లు సరైన స్థితిలో లేక; కొన్నిచోట్ల అసలు చెక్కలే లేనందువల్లను; కాల్వలకు అడ్డంగా నీటిపారుదలకోసం నిర్మించబడిన దోనెలు శిథిలావస్థలో వున్నందువల్ల వెల్లువలు పారి, వేసిన పైరు పాచిపోవడంవల్లను; దోనెలగుండా నీళ్ళు అందక పైరు సాగుగాక, సాగైన పైరుకు నీరు అందక విపరీతమైన కష్టనష్టములకు రైతులు గురికావలసివస్తున్నదని ఘోష పెడుతున్నారు.

## రైతుల ఘోష

నెల్లూరు తాలూకా కలివెలపాళెం, పెనుబర్తి గ్రామాలలో వెల్లువవల్ల పైరు పూర్తిగా నాశనమైపోయిందని, నార్లు కూడా పనికిరాకుండా పోయాయని గతవారమే వార్త ఇచ్చాము. అందులో ఒక పొరపాటు దొర్లింది. నక్కలకాల్వకు గండిపడినందువల్ల వెల్లువ పారి పైరు నాశనమయ్యాయని వ్రాశాము. జరిగింది అదికాదు, కనుపర్తిపాడు యాగర్ల వద్ద

—కొరవ 8వ పేజీలో

# జిల్లా వార్తలు-

### బాలల దినోత్సవాలు

కోట సమితి పల్లిపేకు ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా సభ జరిగింది. సభను స్కూల్ కమిటీ అధ్యక్షుడు శ్రీ యద్దల వేణుగోపాలరెడ్డి అధ్యక్షించారు. శ్రీ సుందరం మాట్లాడారు. స్కూల్ ఆవరణలో 50 మొక్కలు నాటారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. శ్రీమతి కాంతమ్మ వందనాలు చెప్పారు.

• • •

సంగం జి. ప. హైస్కూల్‌లో సభ జరిగింది. సభకు హైస్కూల్ హెడ్మాస్టరు శ్రీ యం. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. టీచర్లు, విద్యార్థులు బాలల దినోత్సవాన్ని గురించి మాట్లాడారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

• • •

అల్లూరు శారదా బాలవిహార్ కాన్వెంటులో 14 తేది బాలల దినోత్సవ సందర్భంగా ఒక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్, డాక్టరు సాయిబాబా, ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి డాక్టర్లు 108 మందిని పరీక్షించి, మెదడువాపు నివారణకు మందులు పంచిపెట్టారు. అల్లూరు రామకృష్ణా జూనియర్ కాలేజి లెక్చరర్ శ్రీ ఏ. మస్తాన్ రెడ్డి ప్రభుత్వ డాక్టరుకు, సిబ్బందికి వారు చేసిన సేవకు బహుమతులు ఇచ్చారు.

ఇండియన్ మెడికల్, హోమియోపతి వారు ఇచ్చిన మందులను ఇస్కపల్లి, నార్తుమోపూరు, ఇందుపూరు, తెన్నరాయనిపాళెం, కొత్తపల్లూరు, గోగులపల్లి గ్రామాలలో దాదాపు 10 వేల మందికి టీచర్లు పంచారట.

### వెంకటాచలం టీచర్స్

ఆంధ్ర టీచర్స్ ఫెడరేషన్ వెంకటాచలం సమితి శాఖకు నూతన కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడుగా శ్రీ వి. ఓబులేసు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎల్.టి. లోక్ సింగ్, కార్యదర్శులుగా శ్రీ ఎస్. కె. సలాం సాహెబ్, శ్రీ కె. వి. సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ సిహెచ్ రమణయ్య ఎన్నికైనారు.

### కసుమూరు ఉరుసు

కసుమూరు దర్గా ఉరుసు మహోత్సవం 29 తేది నుండి 1 వరకు జరుగుతుందట. 29 రాత్రి 11 గంటలకు అల్లాడి కృష్ణస్వామి అయ్యంగారిబంగళా దగ్గర నుండి ఊరేగింపు బయలుదేరి, ఉదయం 7 గంటలకు శ్రీవారి దర్గా చేరుతుందని దర్గా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. అలీ తెలియజేస్తున్నారు.

### తుమ్మగుంట అయ్యప్ప

కార్తీక పౌర్ణమి సందర్భంగా 16 తేది తుమ్మగుంట అయ్యప్పస్వామి దేవస్థా

—కొరవ 8వ పేజీలో

**Prof. డా. ఎ. జె. సెల్వపాన్డ్యన్**

B.Sc., M.B.F.A.C.S., F.I.M.S.A., F.A.M.S.,
ORTHOPAEDIC AND HAND SURGEON

1986 నవంబరు 25, 26 మంగళ, బుధవారాలలో మరియు డిసెంబరు నెల 16, 17 మంగళ, బుధవారములలో వచ్చెదరు. ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ ఉ. 8 నుండి మ. 12 గంటల వరకు పై డాక్టరును చూడగోరినవారు ఈ క్రింది డాక్టరుగారిని సంప్రదించవచ్చు.

బి. సి. ఆసుపత్రి డా. దేవరాజ్ పూల
నెల్లూరు-524 001. ఫోన్: 3423. M.S., F.A.C.T.M.

## నేషనల్ ఎగ్ ట్రేడర్స్

నెల్లూరు - 524 003

★ స్టార్ బ్రాండ్ గుడ్లు

### విజ్ఞప్తి

సింహపురి పట్టణ ప్రజలకు శుభవార్త. మేము ప్రజల సౌకర్యార్థము మేలు రకమైన గ్రేడు చేయబడిన స్టార్ బ్రాండ్ కోడి గుడ్లను సరసమైన ధరలకు టోకునగాని, చిల్లరగాగాని సప్లయి చేయగలవారము. మా స్టార్ బ్రాండు కోడిగుడ్లు అన్ని షాపులలోను లభించును. టోకుగా కావలసినవారు ఈ క్రింది అడ్రసువారితో సంప్రదించవలసినది. ఫోన్ చేసినయెడల హోమ్ డెలివరికూడా ఇవ్వగలవారము.

**Phone No. : 6007**

Plot No. 52, C. A. M. High School Compound
Opp. To Fathekhanpet, S. B. I. Branch
Fathekhanpet' Nellore.

### జాతకములు- ముహూర్తములు

జాతకములు వ్రాయుట, చెప్పుట, బావి ముహూర్తములు, శంకుస్థాపన, గృహప్రవేశము ముహూర్తములు పెట్టబడును.

### మత్స్య యంత్రములు

వాస్తు సరిలేని ఇండ్లకు వాస్తుదోషం గల ఇండ్లకు, కట్టి 30 సం॥లపైగా అయిన ఇండ్లకు మత్స్య యంత్రములు వేయించుకొనిన దోష నివృత్తి అగును. వివరములకు:
స్థపతి (శిల్పి - సిద్ధాంతి)
శ్రీ భవాని I.T.I. కాంపౌండులో
రంగనాయకులపేట-నెల్లూరు.



**ONIDA**
Neighbours' envy. Owners' pride.

J. V. C. JAPAN
అథరైజుడు డీలర్స్
సేల్స్ అండ్ సర్వీసు
శ్రీదేవి ఏజెన్సీస్
5, రాయాజీవీధి - నెల్లూరు
ఫోన్ 5994

## ఇండ్లప్లాట్లు అమ్మబడును

నెల్లూరు మద్రాసు రోడ్డులో కాకుటూరు వద్ద, ట్రంకు రోడ్డుకు అతిదగ్గరలో FCI గోడవున్లకు ఉత్తరాన లే అవుట్ చేసిన ఇండ్లప్లాట్లు అమ్మకమునకు రెడీగా వున్నవి.

### మొత్తం 200 ప్లాట్లు మాత్రమే

ఫోన్, కరెంటు, సిటీవసతి, మొదలగు అన్ని సౌకర్యములు దగ్గరలోనే కలిగి, వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని అవకాశములు కలిగియున్నవి.

వివరములకు సంప్రదించండి

వెంకటరమణా బిల్డింగ్స్
C/o. B. గంగాధరరెడ్డి
పొగతోట : : నెల్లూరు.

# బాలుణ్ణి అపహరించారు- డబ్బుతెమ్మని బెదరించారు- కడకు తామే చిక్కిపోయారు!





కాలేజి రూముల్లో వుండవలసినవారు కటకటాల్లో....

రాజేంద్రకుమార్ సురేష్

కలిగినవారి బిడ్డను అపహరించడం, ఒక సంకేతస్థలానికి ఇంత మొత్తం డబ్బు తెమ్మని ఫోన్ చేయడం, లేకుంటే చంపేస్తామని బెదరించడం, బిడ్డ తల్లిదండ్రులు పోలీస్‌కు తెల్పి డబ్బుతోటి నిర్దేశస్థలానికి పోవడం, అపహరించినవారు రావడం, పొంచివున్న పోలీస్ వారిని పట్టుకోవడం ....వార్తలలో నిత్యం వింటూ, సినిమాలలో చూస్తున్న ఈ క్రైం కథను ప్రయోగించిచూడ ప్రయత్నించి ఇద్దరు వి. ఆర్. కాలేజి ఇంటర్ కుర్రకుంకలు కటకటాల పాలైనారు.

**విఫలమైన ఇద్దరు కాలేజి విద్యార్థుల పథకం, వ్యూహం**

ఎస్. ఎల్. రాజేంద్రకుమార్ (18), కందికట్టు సురేష్ (17)- వీరు ఆ ఇద్దరు హీరోలు. ఇద్దరూ వి. ఆర్. కాలేజిలో ఇంటర్ సీనియర్ చదువుతున్నారు. తమ పథకానికి పావుగా ప్రయోగించుకున్న బాలుడు రామమూర్తినగర్‌వాసి శ్రీ కలికి శేషారెడ్డి నాలుగేళ్ళ కుమారుడు కీర్తి కుమార్; అక్కడే మాదరజా కాన్వెంటులో ఎల్. కె. జి. విద్యార్థి.

పథకము, వ్యూహము పకడ్బందీగానే వున్నాయి; ప్రయత్నమూ ముందునుంచే వుంది. రాజేంద్రకుమార్ తండ్రి వి. ఆర్. కాలేజి తెలుగులెక్చరరు. ఆ యువకుడు 13 తేదీ ఇంట్లో తన తల్లికి చెందిన ఐదు సవర్ల బంగారు గొలుసు, రెండు వందల రూపాయలు కాజోలు డబ్బుతీసుకొని, ఒక నాలుగుపేజీల పత్రం వ్రాసిపెట్టి పరారయ్యాడట. తాను లక్షలరూపాయలు డబ్బు సంపాయించుకొని తిరిగివస్తానని, రిపోర్టు గిపోర్టు చేయవద్దని రాజేంద్ర కుమార్ ఆ జాబులో కోరాడట. సురేషూ అతనితో కలిశాడు. బంగారు గొలుసును కాపువీధిలో ఒక పాన్ బ్రోకరు షాపులో కుదువబెట్టి రూ 4850 లు తీసుకొని నేరుగా తిరుపతికొండకుపోయి తమ ప్లాన్ విజయవంతం కావాలని ఏడుకొండల వాడికి మొక్కుకొని దిగువతిరుపతికి వచ్చి 'అప్సర' హోటల్ 305 నంబరు గదిలో మకాం పెట్టారట.

16 తేది ఇద్దరూ నెల్లూరు వచ్చారు; రాత్రి శ్రీనివాసమహల్‌లో "చాదస్తపు మొగుడు" సినిమాచూచి, ఆర్. టి. సి. బస్‌స్టేషన్‌లో తిరుపతి బస్సుల టైమింగ్సు విచారించుకొని రాత్రికి రాత్రే ఇద్దరూ తిరుపతికి వెళ్ళిపోయారట. 17 తేది ఉదయం సురేష్ ఒక్కడుమాత్రం తిరుపతి నుండి నెల్లూరుకు వచ్చాడు; ఉ. 10-30 సమయంలో కీర్తికుమార్ చదువుతున్న కాన్వెంట్‌కు పోయి ఆ బాలుణ్ణి అతని తండ్రి తీసుకరమ్మన్నట్లు శేషారెడ్డి పేరుతో సృష్టించిన ఒకజాబును



అభాగ్యుడుకాడు- అదృష్టవంతుడు కీర్తికుమార్

మేడమ్‌కు చూపి, బాలుణ్ణి రిక్షా ఎక్కించుకొని నేరుగా బస్‌స్టేషన్‌కుపోయి, బస్‌లో మధ్యాహ్నం 2-30 కి తిరుపతి చేరుకున్నాడట. రాజేంద్రకుమార్ మాత్రం తిరుపతిలోనే వుండినాడట. కీర్తికుమార్ తమ పినతల్లి కుమారుడని, తాము వేరేపనిమీద బయటకు పోతున్నామని తాముతిరిగి వచ్చేవరకు ఆ పిల్లవాణ్ణి తనఇంట్లో (హోటల్‌బాయ్) వుంచమని చెప్పి, అతని చేతిలో యాభై రూపాయలు పెట్టి, ఇద్దరూ కలసి 17 సాయంత్రానికి గూడూరు చేరుకున్నారట.

17 తేది సా. 5-30కు గూడూరు టెలిఫోన్‌ఎక్స్ఛేంజినుండి నెల్లూరుకు శేషారెడ్డి ఇంటికి ఫోన్ చేశారట; శేషారెడ్డి భార్యకాబోలు ఫోన్ ఎత్తుకున్నదట; కీర్తికుమార్ తమవద్ద వున్నాడని ఏదో బెదరించి, శేషారెడ్డిని 18 తేది వుదయం ఇంటివద్ద వుండమని చెప్పారట-అతనితో మాట్లాడతానికి! ఫోన్‌లో తాము ఎవరైంది వారు ఆమెకు చెప్పలేదు. ఆమె కయ్యో మొర్రో అంటూ ఈ విషయాన్ని ఆఫీసులో వున్న తనభర్త శేషారెడ్డికి ఫోన్ చేసి చెప్పిందట.

17 తేది మధ్యాహ్నం కీర్తికుమార్ ఎప్పుడు మామూలుగా స్కూలు నుండి ఇంటికిరాలేదో అప్పుడే శేషారెడ్డి పోలీస్‌కు రిపోర్టు చేసి, ఆచూకీ కోసం ప్రయత్నం మొదలుపెట్టాడో ఆ కాన్వెంటులోనే కీర్తి కుమార్‌తోటి చదువుతున్న సత్యేష్ అనే బాలుడు కీర్తికుమార్‌ను తమ ఇంటిప్రక్క వుండే సురేష్ తీసుకపోయినట్లు చెప్పాడట; సత్యేష్ సహాయంతో పాత ఆస్పత్రి రోడ్డులో వున్న సురేష్ ఇంటికిపోయి పోలీస్ విచారిస్తే అతని తండ్రి తనకుమారుడు తిరుపతికిపోతున్నానని చెప్పిపోయినట్లుచెప్పాడట. రాజేంద్రకుమార్ అతని స్నేహితుడని, మూడు నాలుగుసార్లు తమఇంటికి వచ్చిపోయాడనికూడా అతను వెల్లడించాడట. సురేష్ ఫోటో అడిగితీసుకొని పోలీస్ మధ్యపతివారి వీధిలోని రాజేంద్రకుమార్ ఇంటికి పోయింది. రాజేంద్రకుమార్ బంగారు గొలుసు దొంగిలించి మూడురోజులక్రితమే అంతులేకుండా పోయాడని అతనితండ్రి చెప్పారట. అక్కడ రాజేంద్రకుమార్ ఫోటోకూడా తీసుకున్నది పోలీస్.

ముందురోజు చెప్పిన ప్రకారం 18 తేదీ ఉ 9 30 కు గూడూరు నుండి శేషారెడ్డికి ఫోన్‌కాల్ వచ్చింది. "కీర్తి మావద్ద వున్నాడు; 50 వేలు ఇస్తే వదలతాము. డబ్బుతోటి రాత్రి 8-30 గంటలకు వి. ఆర్ కాలేజి కెమిస్ట్రి లేబొరేటరీ వెనక్కు రాండి. పోలీసును తీసుకవస్తారేమో జాగ్రత్త; పిల్లవాణ్ణి చంపేస్తాం" అని బెదిరించారట. "నేను 50 వేలు ఇవ్వలేను; 10 వేలు ఇవ్వ

—కొరవ 8వ పేజీలో

## శ్రద్ధాంజలి...



నిగర్వి, నిరాడంబరుడు

కపటమెరుగని కారుణ్యమూర్తి

**చిట్టమూరు పట్టాభిరామిరెడ్డి**

15-11-86 తేది శనివారం అకస్మాత్తుగా స్వర్గస్థులైనారు

ఆయన పవిత్రాత్మకు

భగవంతుడు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

| | |
|---|---|
| చిట్టమూరు ప్రభాకరరెడ్డి (కుమారుడు) | సుజనమ్మ (కోడలు) |
| ,, సుధాకరరెడ్డి ,, | సునీతమ్మ ,, |
| గాలి సుధాకరరెడ్డి (అల్లుడు) | సుజనమ్మ (కుమార్తె) |

**ఉత్తరక్రియలు**

*29.11.86* తేది శనివారం నిలుపు

*30.11.86* తేది ఆదివారం ఎత్తువేపు

మనుబోలులో స్వగృహమున జరుగును.

శ్రీ స్వామియే శరణం అయ్యప్పా



# శ్రీ స్వామి అయ్యప్ప మండల దీక్ష

## శాంతి మహాయజ్ఞములు 40 రోజులు

### నెల్లూరు పట్టణమున కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణమున

### శ్రీ అరవిత్తుల విశ్వనాధశ్రౌతుల వారి

ఆధ్వర్యములో జరుగుచున్నవి. ఎంతోమంది దాతలు, భక్తులు, త్యాగధనుల సహకారముతో తయారుకాబడిన శ్రీ అయ్యప్ప స్వామివారి పంచలోహ విగ్రహమును భక్తుల దర్శనార్థమై బ్యాంకు ఆవరణమున ప్రత్యేకంగా నిర్మింపబడిన మందిరమున వుంచడమైనది. భక్తులెల్లరు విచ్చేసి స్వామివారి నూతన విగ్రహమును దర్శించుకొని పునీతులు కావలెనని శ్రీ స్వామి అయ్యప్ప భక్తసేవా సమాజమువారు కోరుచున్నారు.

ఈ మహాయజ్ఞములో వారి వారి గోత్రనామములతో, జన్మనామ నక్షత్రములతో పూజ హోమము చేయదలచినవారు రూ. 101-00 లు స్వామివారికి రుసుము చెల్లించి సతీసమేతంగా పాల్గొనమని మా ప్రార్థన.

### – 21 తేది నుండి 29 తేది వరకు వారంరోజులలో జరుగు కార్యక్రమము –

(అన్ని ప్రోగ్రాములు సాయంత్రం 8 గంటల నుండి జరుగును.)

- 21-11-86 తేది శుక్రవారం సా. 8 గం. లకు "మధురగాయక" శ్రీ అన్నా కృష్ణమూర్తి A I R గారిచే అయ్యప్ప స్వామిభక్తి కీర్తనలతో కూడిన భక్తి సంగీతాంజలి
- 22-11-86 తేది శనివారం సా. 8 గం. లకు శ్రీ ఎస్. పి. సుధాకర్‌గారిచే అయ్యప్పస్వామి భక్తిగీతములు.
- 23-11-86 తేది ఆదివారం శ్రీ బాలా త్రిపురసుందరీ నృత్యనికేతన్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన.
- 24-11-86 తేది సోమవారం శ్రీ పునుగు శేషశాస్త్రిగారిచే "నందనారు" హరికథా గానం.
- 25-11-86 తేది మంగళవారం శ్రీ అయ్యప్పస్వామి భజన సామూహిక బృందగానం.
- 26-11-86 తేది బుధవారం నాట్యాచార్యులు కె. రాజా రావుగారి శిష్య బృందంచే భరతనాట్య ప్రదర్శన;
- 27-11-86 తేది గురువారం ఎల్. వసంతకుమారి భాగవతారిణి గారిచే "పార్వతీకళ్యాణం" హరికథాగానం.
- 28-11-86 తేది శుక్రవారం శ్రీమతి చాళ్ళపల్లి వెంకటసుబ్బలక్ష్మి AIR గారిచే భక్తిగీతములు.
- 29-11-86 తేది శనివారం శ్రీ బాలా త్రిపురసుందరి నృత్యనికేతన్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన.
- 3-12-86 తేది బుధవారం తమిళవాద్య విద్వాంసులు గంధర్వక్షేత్ర జ్యోతి కె. వీరమణిగారిచే శ్రీ స్వామి అయ్యప్ప భక్తిరస పాటకచేరి.

### – ప్రతిరోజు జరుగు కార్యక్రమము –

- ఉదయం 6 గంటలకు గణపతి హోమము,
- 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానమునందు ప్రతిష్ఠింపబోవు స్వామివారి పంచలోహ విగ్రహ ప్రదర్శన
- 9 గంటల నుండి 11 గంటల వరకు జప, మంత్ర, పూజలు.
- 11 గం. ల నుండి మ. 1 గంటవరకు హోమములు తదుపరి తీర్థ ప్రసాద వినియోగములు.
- సా. 6 గం. నుండి 8 గం. వరకు శ్రీ స్వామి అయ్యప్ప సహస్రనామపూజలు
- రాత్రి 8 గం. నుండి 10 గం. వరకు భజన, పాటకచేరి, హరికథ, భరత నాట్య ప్రదర్శనలు.

భక్తవిధేయులు

**శ్రీ స్వామి అయ్యప్ప సేవాసమాజము** (రిజిష్టర్డ్)

నెల్లూరు - ఫోను : 6542 పి.పి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)